క్లుప్తంగా

కర్రసాములో ఉచిత శిక్షణ

సిరిసిల్ల: బాలికలను తమ స్వీయ రక్షణలో కర్ర సాము శిక్షణ ఇస్తామని హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు డాక్టర్ అలువాల ఈశ్వర్ శనివారం తెలిపారు. ఇప్పటికే శిక్షణ కోసం 56 మంది బాలికలు ముందుకొచ్చారని, ఆసక్తి ఉన్న బాలికలకు కర్రసాములో శిక్షణ ఇచ్చి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతామన్నారు. కరాటే మాస్టర్ వడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ఇంగ్లిష్ యూనియన్ స్కూల్‌లో ఆదివారం కర్రసాము శిక్షణకు ఎంపిక శిబిరం నిర్వహిస్తున్నామని స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి దాసరి తిరుమల తెలిపారు. ఆసక్తి గల బాలికలు, యువతులు 12–25 ఏళ్ల మధ్య వయసు వారు ఉచిత కర్రసాము శిక్షణ పొంద వచ్చన్నారు. మరిన్ని వివరాలకు 96666 61254, 88018 88805 నంబర్లలో సంప్రదించాలన్నారు. హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కోరారు.

రేపు మున్సిపల్ సమావేశం

సిరిసిల్ల: సిరిసిల్ల మున్సిపల్ సాధారణ సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి అధ్యక్షతన కౌన్సిల్ హాల్‌లో జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసత్ అలీబేగ్ శనివారం తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్లు సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

పచ్చదనం, శుభ్రతపై కళాజాత

సిరిసిల్లటౌన్: జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు పట్టణంలోని పలువార్డుల్లో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. శనివారం సారథి బృందం లీడర్ ఎడ్మల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పచ్చదనం, పరిశుభ్రత అంశాలపై ఆటపాటలతో చైతన్యం కల్పించారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులను వాడొద్దని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. కళాకారులు శ్రీరాములు రాంచంద్రం, గడ్డం శ్రీనివాస్, గుగ్గిల్ల పర్శరాములు, వంతడ్పుల గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

పోక్సోచట్టంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎస్సై మారుతి

వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని బొల్లారం, లింగంపల్లి గ్రామాల్లో పోక్సో చట్టం, బాల్య వివాహాలపై విద్యార్థులకు ఎస్సై మారుతి అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, పోక్సోచట్టం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. నమిలిగుండుపల్లిలో మీ కోసం పోలీస్ కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామంలో ఎలాంటి అల్లర్లు, గొడవలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. ఎంఈవో కిషన్, ప్రధానోపాధ్యాయుడు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సన్మానం



సన్మానిస్తున్న గ్రామస్తులు

గంభీరావుపేట: మండలంలోని లింగన్నపేట గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా సుద్దాల భూమయ్య, ఉపాధ్యక్షుడిగా తంగళ్లపల్లి ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని గ్రామస్తులు శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వేద పండితులు రాధాకృష్ణశర్మ, రాజు, ఎల్లయ్య, చారి, దుబాసి రాజు, కిష్టయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిహారం చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న సెస్ డైరెక్టర్, నాయకులు

చందుర్తి: విద్యుదాఘాతంతో రెండు పాడిగేదెలు మృతిచెందగా మండలంలోని లింగంపేట గ్రామానికి చెందిన తర్రె లక్ష్మన్ అనే రైతుకు సెస్ సంస్థ నుంచి మంజూరైన రూ.80వేల చెక్కును సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావు శనివారం అందజేశారు. కేడీసీసీ డైరెక్టర్, సనుగుల సింగిల్ విండో అధ్యక్షుడు జలగం కిషన్ రావు, లింగంపేట డెయిరీ చైర్మన్ రమేశ్‌రావు, నాయకులు అశోక్, ముకుందరావు, కమలాకర్, ఆకుల ఎల్లయ్య, వేణు పాల్గొన్నారు.

సీఐ విజ్ఞాన్‌రావుకు సన్మానం



కోనరావుపేట: వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికై న సీఐ విజ్ఞాన్‌రావును పలువురు గ్రామస్తులు సన్మానించారు. కోనరావుపేట మండలకేంద్రానికి చెందిన విజ్ఞాన్‌రావు కరీంనగర్‌లో సీఐగా పనిచేస్తున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన విజ్ఞాన్‌రావును, కోఆర్డినేటర్లుగా ఎల్లయ్యయాదవ్, గొట్టె నారాయణలను భారత అర్జున్ అవార్డు గ్రహీత రవికాంతరెడ్డి తదితరులు సన్మానించారు. కార్యక్రమంలో గొట్టె రామచంద్రం, శివంగాల సురేశ్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

ఆరోగ్యం కోసం ఆమె కసరత్తు

వేములవాడ: యాంత్రిక జీవనానికి అలవాటు పడటంతోపాటు ఉద్యోగం, ఇతర పనులతో యువతీ యువకులు ఒత్తిడికి గురవుతున్నారు. ఈ క్రమంలో ఆరోగ్యంగా ఉండేందుకు జిమ్, వాకింగ్, యోగా తప్పనిసరి అని భావిస్తున్నారు. ఆరోగ్యం, ఫిట్‌నెస్‌గా ఉండేందుకు వేములవాడలో ఏర్పాటు చేసిన జిమ్‌లో యువతులు నిత్యం కసరత్తులు చేస్తున్నారు. దీంతోపాటు వాకింగ్, యోగా చేస్తున్నారు.



జిమ్‌లో కసరత్తు చేస్తున్న యువతులు

ఒత్తిడి దూరం



మాది వేములవాడ. మార్కెటింగ్ ఉద్యోగం చేస్తున్నా. జిమ్ చేయడం చేయడంతో ఒత్తిడి తగ్గుతుంది. ఫిట్‌నెస్‌గా ఉండేందుకు జిమ్‌తోపాటు ఒక్కరూ వాకింగ్ చేయాలి.
– సాయిప్రవీణ, వేములవాడ, మార్కెటింగ్ జాబ్

ఆరోగ్యంగా ఉంటాం



ఆరునెలలుగా జిమ్‌కు వెళ్తున్నా. జిమ్ చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తవు. ఫిట్‌నెస్‌గా ఉంటాం. ప్రతిఒక్కరూ వ్యాయామం చేయాలి. ఆరోగ్యమే మహాభాగ్యం.
– పి. శివాని, వేములవాడ.

జిమ్, వాకింగ్ చేయాలి



నేను రెవెన్యూశాఖలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నా. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా ప్రతిఒక్కరూ జిమ్, వాకింగ్, యోగా చేస్తుండాలి. సెల్ఫ్ డిఫెన్స్ పెరుగుతుంది.
– సంయుక్త, ప్రభుత్వ ఉద్యోగిని, వేములవాడ

నూతనంగా ఏర్పాటు



వేములవాడలో 12 ఏళ్లుగా జిమ్ నిర్వహిస్తున్నా. ఈఏడాది నూతనంగా మరో జిమ్ ఏర్పాటు చేశా. మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. ఇప్పటికే చాలామంది మహిళలు, యువతులు వస్తున్నారు.
– ఎండీ షీబ్బీర్ అలీ, జిమ్ నిర్వాహకుడు

చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

- ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్

వేములవాడ : చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి– విక్రయ సంఘం లిమిటెడ్ సర్వసభ్య సమావేశానికి ఆయన శనివారం హాజరరై మాట్లాడారు. ప్రభుత్వం ఇటీవల త్రిఫ్ట్ ఫండ్ పథకంలో భాగంగా విడుదల చేసిన రూ. 25 లక్షల బకాయిలు ఉత్తర్వులను వారికి అందజేశారు. అప్పటి దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేనేత రంగానికి చేయూతనందించారన్నారు. విద్యుత్ సబ్సిడీ ఇవ్వడంతోపాటు, చేనేత కార్మికులకు అంత్యోదయ కార్డులు ఇచ్చారన్నారు. త్రిఫ్ట్ ఫండ్ పథకంలో భాగంగా నేతన్నలకు సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా రూ. 90 కోట్లు విడుదల చేశారన్నారు. రాష్ట్రంలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ప్రారంభించి అందులోని 60 సీట్లలో జిల్లా నుంచి 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. త్వరలోనే యారన్ డిపో ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఏడీఈ సాగర్, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్

సమాజ నిర్మాణంలో టీచర్లు ప్రధానం

వేములవాడఅర్బన్: సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శనివారం పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో విప్ శ్రీనివాస్‌ను సన్మానించారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పదోన్నతులు, ఎంఈవోల పోస్టులను భర్తీ చేశామన్నారు. యూనియన్ నాయకులు గన్నమనేని శ్రీనివాసరావు, ఎడ్ల కిషన్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు



కార్యకర్తలతో మాట్లాడుతున్న బొడిగె శోభ

బోయినపల్లి: బీజేపీ సభ్యత్వ నమోదులో కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ పేర్కొన్నారు. మండలంలోని మల్కాపూర్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు నిర్వహించారు. జాయింట్ కన్వీనర్ ఉదారి నర్సింహాచారి, ఎడపల్లి పర్శరామ్, మెరుపుల గంగాధర్, సుంకపాక ప్రభు, అమిరిశెట్టి గంగయ్య, సారంపల్లి రాజు, బొంగాని వినయ్, నరేశ్, ప్రదీప్, వేణు, ప్రసాద్, అంజయ్య, శ్రీనివాస్, మనోజ్, వంశీ తదితరులు ఉన్నారు.

భగత్ సింగ్‌కు ఘన నివాళి

సిరిసిల్లకల్చరల్: భగత్‌సింగ్ విగ్రహాన్ని జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ , డీఐఎఫ్‌ఐ జిల్లా కమిటీ ప్రతినిధులు కోరారు. శనివారం భగత్ సింగ్ జయంతిని బీవై నగర్‌లోని కార్యాలయంలో నిర్వహించగా సంస్థల ప్రతినిధులు మల్లారపు ప్రశాంత్, అరుణ్‌కుమార్‌లు మాట్లాడారు. భగత్ ఆశయాలను, ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నాయకులు పెండేల ఆదిత్య, సామల సాయి భరత్, కడారి శివ, గద్దరాశి వంశీకృష్ణ, రుద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట : మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో శనివారం భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. కళాశాల విద్యార్థులు, ఏబీవీపీ నాయకులు చొప్పరి సునీల్, సాయిచరణ్ ,ప్రభాస్, శివ, తదితరులున్నారు.



ఇల్లంతకుంట: భగత్ సింగ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు

చందుర్తి: మండలకేంద్రంలో భగత్‌సింగ్ జయంతిని శచిన్నారులు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

సంక్షిప్త వార్తలు

● పుష్పగుచ్ఛం అందజేత

సిరిసిల్లటౌన్: నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిరిసిల్ల తహసీల్దార్ ఉమారాణికి శనివారం శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు కత్తెర వరుణ్ నేతృత్వంలో సభ్యులంతా తహసీల్దార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అసోసియేషన్ సభ్యులు వొజ్జెల శ్రీనివాస్, మోసిన్, రాజుగౌడ్, రంజిత్‌రావు, అజయ్, శ్రవణ్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

● కేకేను కలిసిన ఏఎంసీ సభ్యులు

గంభీరావుపేట: గంభీరావుపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు శనివారం కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిని కలిశారు. చైర్మన్ కొమిరిశెట్టి విజయ, వైస్ చైర్మన్ అంజిరెడ్డి, డైరెక్టర్లు ఉన్నారు.

● విప్‌ను విమర్శించే స్థాయి ఆగయ్యకు లేదు

గంభీరావుపేట: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను విమర్శించే స్థాయి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యకు లేదని ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం ఎల్లారెడ్డిపేటలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నాయకులు మండలశాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య, నాయకులు షేక్‌గౌస్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాంరెడ్డి, బాబు పాల్గొన్నారు.

● ప్రాజెక్టుల పోస్టర్ ప్రదర్శన

వేములవాడఅర్బన్: పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలోని జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నేషనల్ వైల్డ్ లైఫ్ వీక్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అంతరించిపోతున్న జంతువుల పాదముద్రల చిత్రాలను, జాతీయ పార్కుల రూట్ మ్యాప్‌లను, తేనెటీగల పెంపకం, జంతు సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పలు ప్రాజెక్టుల పోస్టర్ ప్రదర్శన నిర్వహించారు. ప్రిన్సిపాల్ లావణ్య, అధ్యాపకులు అనూష, లావణ్య, విద్యార్థులు తదితరులున్నారు.

● ఘన నివాళి

సిరిసిల్ల: ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రజాస్వామిక సమస్యలపై ఉద్యమించిన సామాజిక విప్లవ రచయిత బొజ్జ విజయభారతి మృతి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ సర్కిల్ వద్ద శనివారం విజయభారతి చిత్రపటానికి నివాళి అర్పించారు. దళిత నాయకులు రాగుల రాములు, జక్కుల యాదగిరి, రొడ్డ రాంచంద్రం, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి నాగరాజు, భూమయ్య, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అంగుర్ రంజిత్, చరణ్,ప్రవీణ్ పాల్గొన్నారు.

● ఎలుగుబంటి వచ్చిందంటూ తప్పుడు ప్రచారం

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి–లక్ష్మీపూర్ గ్రామాల శివారులోని సంద్రవాగు ప్రాంతంలో ఎలుగుబంటి కనిపించిందని, అటవీశాఖ అధికారులు ప్రజలను రక్షించాలని మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి సోషల్ మీడియాలో శనివారం పోస్టుచేశాడు. దీంతో రైతులు బెంబేలెత్తిపోయారు. కాగా ఫొటోను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఆ ఎలుగుబంటి ఫొటో అమెరికాకు సంబంధించిందిగా గుర్తించారు. దీనిపై వివరణ కోరేందుకు జిల్లా ఫారెస్ట్ అధికారి కలనా దేవిని ఫోన్‌లో సంప్రదించగా స్పందించలేదు.

● అధికారుల విచారణ

వీర్నపల్లి: మహిళా సంఘంలో అవినీతి జరిగిందన్న విషయంపై మండలంలోని రంగంపేటలో శనివారం అధికారులు విచారణ చేశారు. గ్రామైఖ్య సంఘం సభ్యులతో మాట్లాడారు. రికార్డులు పరిశీలించి ఆరోపణలపై చర్చించారు. అవినీతి ఆరోపణలపై మహిళల ద్వారా ఆరాతీశారు. బకాయిల చెల్లింపులకు కమిటీ వేసి రికవరీకి ప్రయత్నిస్తామని తెలిపారు. అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాస్, డీపీఎం పద్మయ్య, ఆడిట్ అధికారి హరికృష్ణ, ఏపీఎం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

● బాధిత కుటుంబాలకు పరామర్శ

ముస్తాబాద్: ముస్తాబాద్ జెడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు సర్వర్ తండ్రి అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా ఆయనను కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి శనివారం పరామర్శించారు. అలాగే బీఆర్‌ఎస్‌వీ మండల అధ్యక్షుడు నవాజ్ తాత నజీర్ మృతిచెందగా, ఆయన కుటుంబ సభ్యులను మహేందర్‌రెడ్డి పరామర్శించారు. పంచాయతీ కార్మికుడు మీస లక్ష్మీపతి అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దీటి నర్సింలును పరామర్శించారు. మాజీ జెడ్పీటీసీ గుండం నర్సయ్య, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, శ్రీనివాస్, రాజిరెడ్డి, నరేశ్, విజయ్‌రెడ్డి, తదితరులున్నారు.

● ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

తంగళ్లపల్లి: మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రామ్మోహన్‌ను శనివారం పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎండీ.సలీమ్, ఎండీ.ఆయూబ్ ఖాన్, తొటం శ్రీనివాస్, మాజీద్ ఖాన్, పాల్గొన్నారు.

● జీపీ కార్మికులకు వైద్య పరీక్షలు

వీర్నపల్లి: మండలకేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులకు శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం సుజాత, కార్యదర్శి శంకర్, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

● అడవిపందుల దాడిలో పంట ధ్వంసం

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన మోతెడ శ్రీనివాస్ అనే రైతుకు చెందిన వరిపంటను అడవిపందులు ధ్వంసం చేశాయి. శ్రీనివాస్ తనకున్న రెండెకరాల్లో వరిపంట సాగు చేస్తున్నాడు. శనివారం తెల్లవారుజామున అడవిపందులు చొరబడి పంటను ధ్వంసంచేశాయి. ఈ ఘటనలో సుమారు రెండెకరాల వరిపొలం ధ్వంసమైనట్లు బాధిత రైతు తెలిపాడు. అధికారులు స్పందించి పరిహారం అందించాలని కోరుతున్నారు.

వీర్నపల్లి: రంగంపేటకు చెందిన నక్క హన్మండ్లు అనే రైతు పత్తి పంటను అడవిపందులు శుక్రవారం అర్ధరాత్రి ధ్వంసంచేశాయి. రెండెకరాల్లో పత్తి పంటను ధ్వంసం చేసినట్లు హన్మండ్లు తెలిపాడు.

● నిరసన

ముస్తాబాద్: జీవో 25ను సవరించాలని కోరుతూ ఎస్టీయూ ముస్తాబాద్‌శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శనివారం భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేసే విధానం సరికాదని పేర్కొన్నారు. చీకోడు, ముస్తాబాద్, గూడెం గ్రామాల్లో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఎస్టీయూ మండల అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చందుర్తి: పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటుకు ప్రభుత్వం విడుదల చేసిన జీవో 25ను సవరించాలని కోరుతూ డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు చందుర్తి ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట శనివారం నిరసన తెలిపారు. డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వంగ తిరుపతి మాట్లాడారు. బదిలీలు, పదోన్నతుల అప్పీళ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం చందుర్తి ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన వినయ్‌కుమార్‌ను సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. డీటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బూర సదానందం, డీటీఎఫ్ నాయకులు జితేందర్, జలేందర్ రెడ్డి, స్టేట్ కౌన్సిలర్ చక్రపాణి, అంబటి శంకర్, శ్రీనివాస్ యాదవ్, మహేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

● ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం

తంగళ్లపల్లి: సిరిసిల్ల వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం తోపాటు పలువురు ఏఎంసీ డైరెక్టర్లను శనివారం కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్ రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు పొన్నాల పరుశరాములు, అరెపెల్లి బాలు, కల్లెపల్లి తిరుపతి రెడ్డి, ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గంగు కొండయ్య పాల్గొన్నారు.

● పంటపొలాల పరిశీలన

వీర్నపల్లి: మండలంలోని కంచర్లలో వరి పంట పొలాలను వ్యవసాయ విస్తరణాధికారి ఫజిల్ శనివారం పరిశీలించారు. ఎండుతెగుళ్ల ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. రైతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.



బోయినపల్లి: బోయినపల్లి మండలకేంద్రంలో ఇటీవల కుక్కల బెడద ఎక్కువైంది. రోడ్ల వెంట తిరుగుతూ వాహనదారుల మీదకు వస్తుండటంతో వాహనాలు అదుపుతప్పి పలువురు గాయాలపాలవుతున్నారు. కుక్కల భయంతో బయటకు వచ్చేందుకు జనం జంకుతున్నారు. కుక్కల బెడదనుంచి కాపాడేందుకు చర్యలు తీసుకోవాలి.
– మెరుపుల గంగాధర్, బోయినపల్లి

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : సరిత, ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి, బోయినపల్లి సెల్‌నంబర్: 9052942454

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

రాజన్నకు రూ.లక్ష విరాళం



కంచిబట్ల మార్కండేయ శాస్త్రి- జయప్రద దంపతులతో ఆలయ ఈవో వినోద్‌రెడ్డి

వేములవాడ: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి హైదరాబాద్‌కు చెందిన కంచిభట్ల మార్కండేయ శాస్త్రి – జయప్రద దంపతులు రూ.లక్ష స్వామివారి నిత్యన్నదానానికి శనివారం అందజేశారు. ముందుగా స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ఈవో కొప్పుల వినోద్‌రెడ్డికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక దర్శనం అవకాశం కల్పించి అర్చకులతో ఆశీర్వదింపజేశారు.

సృజనాత్మకతను వెలికితీయాలి



ముస్తాబాద్: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు వెంగళ నాగరాజు అన్నారు. మండలంలోని కొండాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం బాలసభ నిర్వహించారు. తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు వెంగళ నాగరాజు మాట్లాడుతూ రయితల వేదిక తరపున జిల్లాలో విద్యార్థులను ప్రోత్సహించేలా కార్యశాలలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కవిత, కథలు, గానం, ఉపన్యాసం, చిత్రలేఖనం, సాహిత్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌రెడ్డి, దేవేందర్‌చారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం భవనం ప్రారంభం

ఇల్లంతకుంట : మండలంలోని రేపాక అనుబంధ గ్రామమైన తాళ్లపల్లిలో అంగన్‌వాడీ భవనాన్ని శనివారం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. డీఎంఎఫ్‌టీ నిధులు 10 లక్షలు సీడీపీ నిధులు రూ.3లక్షలతో అంగన్‌వాడీ భవన నిర్మాణం పూర్తిచేశారు. జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సీడీపీవో బుర్ర ఉమారాణి, ఇల్లంతకుంట అంగన్‌వాడీ సెక్టార్ సూపర్‌వైజర్ చంద్రకళ, అంగన్‌వాడీ టీచర్ స్వప్న పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. గ్రామంలోని బండారి స్వాతికి రూ. 3లక్షల రుణం ఐకేపీ ద్వారా అందించగా ద్వారా అందగా డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శేషాద్రి, ఐకేపీ సిబ్బంది, మహిళాగ్రూపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవ



తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ప్రాంగణం చుట్టుపక్కల తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రం చేశారు. గిరిజన డిగ్రీ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

● బాధ్యతల స్వీకరణ

రుద్రంగి: మండల ఎంఈవోగా శనివారం ఎస్ రామకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. రుద్రంగి జెడ్పీ హైస్కూల్ అధ్యాపక బృందం ఎంఈవోను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రుద్రంగి జెడ్పీ హైస్కూల్ అధ్యాపక బృందం, తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల అభివృద్ధి కేకేకు కనిపించడం లేదా ?

సిరిసిల్ల అర్బన్: సిరిసిల్ల అభివృద్ధి సిరిసిల్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డికి కనిపించడం లేదా బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బొల్లి రాంమోహన్ అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సిరిసిల్ల పద్మశాలీల ఆత్మహత్యలు చూసి కార్మికులు, యజమానులతో చర్చించి చేతినిండా పనికల్పించారని గుర్తుచేశారు. పద్మశాలీలకు పని కల్పించేందుకు బతుకమ్మ చీరల పథకానికి గత 7 ఏడేళ్లలో రూ. 3,200 కోట్లు కేటాయిస్తే ఆ పథకాన్ని రద్దు చేశారన్నారు. నియోజకవర్గానికి ఇన్‌చార్జినని చెబుతూ చేనేత కార్మికులు మీద కక్ష్యతో లబ్ధిచేరకుండా చేసింది మీరేనన్నారు. అపెరల్ పార్కును చూసి కేటీఆర్ చేసిన అభివృద్ధి ఏంటో తెలుసుకోవాలని సూచించారు. బీఆర్‌ఎస్ నాయకులు దార్ల సందీప్, అన్నారు శ్రీనివాస్, సబ్బని హరీశ్, గుండ్లపల్లి పూర్ణచందర్, ఒగ్గు రాజేష్, బుర్ర మల్లికార్జున్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముందస్తు బతుకమ్మ సంబరాలు



వేములవాడఅర్బన్: బతుకమ్మలను తీసుకెళ్తున్న మహిళలు

వేములవాడ: వేములవాడ పట్టణంలోని ప్రైవేట్ స్కూళ్లలో ముందుస్తు బతుకమ్మ వేడుకలను శనివారం జరిపారు. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడిపాడారు. అనంతరం మూలవాగులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: పట్టణంలోని కృష్ణవేణి టెక్నో స్కూల్‌లో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. పాఠశాలలో తీరొక్క పూలతో బతుకమ్మ పేర్చి పాఠశాల అవరణలో విద్యార్థులు బతుకమ్మ ఆడారు. పాఠశాల కరస్పాండెంట్ మహేశ్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మను నిమజ్జనం చేశారు.

మార్కెట్ పాలకవర్గం ఖరారు?

- త్వరలోనే ప్రకటన



వేములవాడరూరల్: కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం అధికారం చేపట్టిన తర్వాత మళ్లీ వేములవాడ మార్కెట్ చైర్మన్‌గా కాంగ్రెస్ అభ్యర్థి ఆశీనులు కానున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కోసం ఆరు నెలలుగా రూరల్ మండలానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు పోటాపోటీగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎస్సీ రిజర్వేషన్‌గా వేములవాడ మార్కెట్ కమిటీ ప్రకటించడంతో ఆ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నాయకులు తమకు ఎలాగైనా ఈసారి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరుతున్నారు. రూరల్ పార్టీ కార్యాలయానికి ఈనెల 26న ఎమ్మెల్యే వెళ్లి చైర్మన్ అభ్యర్థుల విషయంలో పలువురు సీనియర్ల అభిప్రాయాలు తీసుకున్నట్లు తెలిసింది. ఉత్తర్వులు మరో రెండు మూడు రోజుల్లో వెలువడనున్నట్లు పార్టీలో చర్చించుకుంటున్నారు.